ఆదిలాబాద్-మంచిర్యాల

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

సోమవారం 27 మే, 2024,
పేజీలు 04






## నిప్పుల కొలిమిలా నిర్మల్



**నిర్మల్ ప్రతినిధి, మే 26,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలోనే అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎండలు దంచికొట్టడంతో ప్రజలు బయటకు రావాలంటే జంకుతున్నారు. ఆదివారం రాష్ట్రంలోని అత్యధికంగా నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలో రికార్డు స్థాయిలో 45.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే నిర్మల్ లోని ముజిగిలో 45.2, నిర్మల్ జిల్లా కడెంలో 44.6, నిర్మల్ జిల్లా తానుర్లో 44.8 డిగ్రీలు, ఆదిలాబాద్ జిల్లా బేలా మండలంలోని చాపలలో 44.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులు కుట్టే అవకాశం మాకే ఇవ్వాలి



**రామకృష్ణాపూర్, మే 26, సూర్య మేజర్ న్యూస్.**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇచ్చే ఏకరూప దుస్తులు పదేళ్లుగా కుడుతున్న తమకు కాకుండా కుట్టుపని రానీ వారికి కట్టబెట్టారని తెలంగాణ టైలర్ అసోసియేషన్ మందమర్రి మండల్ వినాయక గ్రూప్ అధ్యక్షురాలు కల్పన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఓట్ల కోసం డ్వాక్రా సంఘాలకు పనులు కల్పిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆయా సంఘాలలో మాకు వద్దు అన్నవారికి కేటాయించారని ఆదివారం రోజున రామకృష్ణాపూర్ ఇంద్రానగర్ టైలర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో ఆరోపించారు. రాష్ట్రంలో విద్యాశాఖ ద్వారా 28 లక్షల విద్యార్థులకు రెండేసి జతల చొప్పున ఏట ఏకరూప దుస్తులు ప్రభుత్వం ఇస్తుందని అవి కుట్టి నందుకు జతకు 50 రూపాయలు చొప్పున ప్రభుత్వం చెల్లించుదన్నారు. ఇప్పుడు డ్వాక్రా సంఘాలకు ఇస్తే వారి వద్ద కుట్టు పని వచ్చే వారు తక్కువగా ఉన్నారని వారి ద్వారా కార్పొరేట్ కంపెనీల చేతికి పోతుందని ఆరోపించారు. వస్త్రం కటింగ్ చేసేవారు లేక అధికారులు తమను అడుగుతున్నారని .పనులు వారికి అప్పగిస్తే తామేలా కట్టింగ్ చేస్తామని ప్రశ్నించారు. ఏటా విద్యార్థులకు రెండు జతల దుస్తులకు వస్త్రం ఒకేసారి ఇచ్చేవారని ఈ ఏడాది ఒకే జతకు మాత్రమే ఇచ్చారని అన్నారు. డ్వాక్రా సంఘాలకు ఒకే జత చొప్పున ఇచ్చినా, రెండు జతను తమకు అప్పగించాలని కోరారు.

## నష్టపోయిన ప్రజలకు నష్టపరిహారం అందేలా కృషి చేస్తా


### .... ఎమ్మెల్యే అనిల్ జాదవ్





**తలమడుగు,26మే,సూర్య మేజర్ న్యూస్ :**

ఇటీవల కురిసిన అకాల వర్షానికి తలమడుగు మండలంలోని ఝూరి. పున్నగూడ చింతగూడ పల్సితాండ గ్రామాలలో ప్రకృతి వైపరీత్యం వల్ల గ్రామాలన్నీ అల్లకల్లులు కావడంతో విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదివారం ఆ గ్రామాలలో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించి నష్టపోయిన ప్రజలందరికీ నష్టపరిహారం అందిస్తామని భరోసరించారు. ఇల్లు కోల్పోయిన వాళ్లకు అదేవిధంగా పంట నష్టం పోయిన వాళ్లకు అధికారులతో మాట్లాడి వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని అన్నారు. అనంతరం అనిల్ అన్న యువ సైన్యం సొసైటీ సభ్యులు ఏర్పాటు చేసిన తాడిపత్రి పంపిణీ కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ యాదవ్ చేతుల మీదుగా తాత్కాలిక నివాసం కొరకు 30 కుటుంబాలకు తాడిపత్రిలు పంపిణీ చేసి ఉదారతను చాటుకున్నారు. ఎలక్షన్ కోడ్ ముగిసిన తర్వాత బాధితులకు అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసాని కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేదరేశ్వర్ రెడ్డి,ఎంపీటీసీ చంటి,శ్రీనివాస్ రెడ్డి,కిరణ్ కుమార్,గంగాధర్,అబ్దుల్లా, రాంబాయి,పల్లవి,అభిరామ్ రెడ్డి,ప్రకాష్ రెడ్డి,సంతోష్,రవికాంత్ యాదవ్,ప్రవీణ్,లక్ష్మణ్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తుల తదితరున్నారు.





## కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించండి

### – ఐఎన్టియుసి నాయకులు

**మందమర్రి టౌన్, మే 26, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియాలోని కేకే 5 గని కార్మికులు పని స్థలాల్లో అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, వాటిని తొలగించే విధంగా యాజమాన్యం చొరవ తీసుకుని సమస్యలను పరిష్కరించాలని



ఐఎన్టియుసి ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్ లు డిమాండ్ చేశారు. శనివారం వారు కేకే5 గనిని సందర్శించిన సందర్భంగా కార్మికులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గని మేనేజర్ తో సమావేశమై గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించగా, వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే అన్ని సమస్యలను పరిష్కరిస్తామని మేనేజర్ హామీ ఇచ్చారని ఐఎన్టియుసి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, గని కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చదువు 'కొనండి'

**- ఇష్టారాజ్యంగా ఫీజుల పెంపు**

**- పుస్తకాలు పిల్లలకే కాదు తల్లిదండ్రులకు భారమే**

**బోథ్, మే 26, సూర్య మేజర్ న్యూస్**

వేసవి సెలవులు ముగిసి స్కూల్స్ ప్రారంభం అవుతున్న వేళ, పేద మధ్యతరగతి పిల్లల తల్లిదండ్రులకు ఒక రకమైన బేరుకు మొదలైంది. అదే ప్రవేట్ పాఠశాలల ఫీజుల,పుస్తకాల భారం. విద్యా వ్యాపారమైన వేళ తమ పిల్లలను చదువు లకోసమే తల్లి తండ్రులు నలిగిపోతున్నారు.ప్రభుత్వం ఎన్ని నియమ నిబంధనలు ఉంచిన అడ్డదారులలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పిల్లల తల్లిదండ్రులనుండి బలవంతంగా డబ్బులను వసూలు చేస్తుంన్నాయి.

## పుస్తకాలు తల్లి తండ్రులకు మోయలేని భారం

ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పుస్తకాలు, ఫీజులు, యూనిఫాంల పేరుతో తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయి . వేలాది రూపాయలు అడ్డగోలుగా ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి . దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చదివించాలనే ఉద్దేశ్యం తొ ఎన్నో అవస్థలు పడి వేలాది రూపాయలు చెల్లిస్తున్నారు. విద్యార్థుల తల్లితండ్రుల బలహీనలతను ఆసరాగా తీసుకోని ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయలు దోపిడీ చేస్తున్నారు. మండలంలో అధికశాతం ప్రైవేట్ పాఠశాలలో కనీస మౌళిక వసతులు గాని లేవు.ఇదంతా ఒక ఎత్తుకాగా పుస్తకాలు, యూనిఫాం పేరుతొ దోపిడీ చేస్తున్నారు.పుస్తకాలే కాకా నోటు పుస్తకాల నుండి పెన్సిల్ లు పెన్నులు ఇలా ఒక్కో విద్యార్థి నుంచి తరగ తులను బట్టి రూ.3వేల నుంచి రూ.4వేలు వరకు పుస్తకాల కోసం, యూనిఫాంకు రూ.5 నుంచి రూ.6 వేలు వసూళు చేస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రైవే ట్ పాఠశాల్లోని విద్యార్థులకు కూడా తక్కువ ధరలకు ప్రభుత్వం పుస్తకాలు అందజేస్తుంది. ఆయా పాఠశాలల విద్యార్థుల నుంచి ప్రభుత్వం ప్రకటించిన ధరల ప్రకారం పుస్తకాలకు డబ్బులు వసూలు చేయడం లేదు. విద్యార్థుల లెక్క ప్ర కారం చలానా కడితే విద్యా శాఖ పుస్త కా లను అందజేస్తుంది. ప్రభుత్వం అతి త క్కువ ధరలకు పుస్తకాలను సరఫరా చే స్తుండగా ప్రైవేట్ పాఠశాలలు అడ్డగోలుగా వేలాది రూపాయలు వసూళ్లు చేయటం పట్ల విద్యార్థుల తల్లితండ్రులు తీవ్ర అ సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

## కనీస విద్యఅర్హతలేని టీచర్లు

ప్రవేటు పాఠశాల యజమాన్యాలు ప్రభుత్వ నియమాల ప్రకారం విద్యార్హత కలిగి న ఉపాధ్యాయులను నియమిస్తే ఎక్కువ మొత్తంలో జీతాలు ఇవ్వవలసి వస్తుందని, కనీస విద్యా అర్హత లేని వారితోనే బోధనను కొనసాగిస్తున్నా యి. దీంతో అటు విద్యా అర్హత కలిగిన నిరుద్యోగులకు, చదువుకునే పిల్లలకు అన్యాయమే జరుగుతుందని చదువుకుని పిల్లల తల్లిదండ్రులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

పుస్తకాల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు చెప్పడంతో తల్లితండ్రులు అందుకు ఇష్టపడలేదని తెలిసింది. తమ పిల్లలకు చదువులు చెప్పకుండా ఇబ్బందులు పెడతారనే ఉద్దేశంతో పిల్లల తల్లి తండ్రులు ఫిర్యాదులు ఇవ్వడం లేదు. ఈ విషయంపై విద్యాశాఖ అధి కారులను వివరణ కోరగా పుస్తకాల పేరుతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం వేలాది రూపాయలు వసూళ్లు చేస్తున్నట్లు తమకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే, అలాంటి ప్రైవేట్ పాఠశాలల పై విచారించి అధిక మొత్తంలో డబ్బులు వసూళ్లు చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని ఎంఈవో భోజరెడ్డి తెలియజేశారు.

**బాధిత కుటుంబానికి**

# అండగా నిలిచిన మాల సంక్షేమ సంఘం



**తలమడుగు,26మే,సూర్య మేజర్ న్యూస్ :**

సంతోషంలో తోడుగా ఉంటామో లేదో తెలీదు కానీ కష్టంలో మాల సంక్షేమ సంఘం ఎప్పుడు తోడునీడగా ఉంటుందని నిరూపించారు. తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామానికి చెందిన దాసరి రవి గత కొద్దిరోజుల క్రితం లివర్ సంబంధిత వ్యాధితో అనారోగ్యానికి గురి కావడంతో వారు మంచి చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే రవికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం మాల సంక్షేమ సంఘం సభ్యులు రూ.45050 అందజేసి ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తలమడుగు మండల అధ్యక్షుడు గుకుంటి క్రాంతి కుమార్,ట్రెజరీ మగ్గిడి ప్రకాష్,సుంకిడి గ్రామ కమిటీ అధ్యశులు ప్రవీణ్, ట్రెజరీ లింగన్న, సుంకరి రమేష్, లింగి గ్రామ కమిటీ కార్యవర్గ సభ్యులు మల్లయ్య,అన్వేష్. మరియు అంబేద్కర్ సంఘాల జిల్లా అధ్యక్షుడు అల్లూరి భూమన్న,ఆర్ష దేవిధాస్, శశికాంత్,సత్య నారాయణ,నిమ్మల ప్రశాంత్,బత్తుల విశ్వంభర్ ఎమ్మార్వో.సాయి బాబా, బెర శ్రీనివాస్,మహేందర్ సుంకిడి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అ "పూర్వ" సమ్మేళనం

**శ్రీరాంపూర్, మే 26, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ పట్టణ పరిధిలోని శ్రీరాంపూర్ ఏరియా కృష్ణ కాలనీ శ్రీ సరస్వతీ విద్యాలయం 1999బి 2000 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం పట్టణ కేంద్రంలో



ఘనంగా నిర్వహించుకున్నారు. గురువులను శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందించారు. మిత్రులందరు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ తమ చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఈ సమ్మేళనంలో పాఠశాల కరస్పాండెంట్ చంద్రశేఖర్ రావు, ఉపాధ్యాయులు విజయలక్ష్మి శంకర్, విద్యార్థులు మైదం సంతోష్ కుమార్, పాదం చంద్రశేఖర్, సాయిని ప్రసాద్, నిమ్మతి శ్రీనివాస్, గాదర్ల రమేష్ బి సుస్వేత, మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

**వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో**

# గుండె పోటు పై అవగాహన సద్దస్సు

**మంచిర్యాల టౌన్,మే 26, సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాముని చేరువు కట్ట ఆవరణలో ఆదివారం రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుండె వైద్యానిపుణులు రమేష్ ఎల్ రాథోడ్ గుండె పోటు నివారణ కొరకు పాలు సూచనలతో అవగాహన కలిపించినరు.గుండె పోటు రాకుండా ఉండాలంటే రోజు క్రమం తప్పకుండ వ్యాయామం, వాకింగ్ ,జాగింగ్ చేయాలనీ, స్మోకింగ్ ,డ్రింకింగ్, మత్తుపానియాలు సేవించడం మానుకోవాలని, ఆకు కూరలు విరివిగా తీసుకోవాలని,ఆయిల్ ఫుడ్స్ కు దూరంగా ఉండాలని, 3,6 నెలలకు ఒక్కసారి టోటల్ బాడీ చెకప్ చెప్పించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా వాకర్స్‌కు ,సింగరేణి విశ్రాంత కార్మికులకు,సీనియర్ సిటిజన్స్ కు,మహిళా వాకర్స్, 230 మందికి ఉచితంగా బి.పి



,షుగర్ పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కార్డిలోజిస్ట్ రమేష్ ఎల్ రాథోడ్, డా, వికాష్ జనరల్ మెడిసిన్,ఎం.సంపత్ రావు ,సుభాష్ చంద్ర రెడ్డి ,రవికాంటి వెంకటేష్ గుప్త,అనిల్ ,వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, సురభి రవి కుమార్,రమేష్ రావు, ఉపాధ్యక్షులు తాళిబ్ ఖాన్ ,బూర్ల గ్యాని ,ఫిట్నెస్ గురువు జి.ప్రభాకర్ రావు ,సలహాదరులు ,కార్యవర్గ సభ్యులు జి.సత్యనారాయణ మూర్తి , రావు, వేముల వీర స్వామి , రంరెడ్డి టీచర్, విశ్వేశ్వర్ శర్మ , డిటి. సింగ్, రాంబాబు హైటెక్ సిటీ ,వీర శంకర్ సార్ ,లక్ష్మణ్ ,తోట రామ్ మోహన్ ,కిరణ్, మహిళా వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

**నిరుపేద కుటుంబానికి**

# ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ చేయూత

**మందమర్రి టౌన్, మే 26, సూర్య మేజర్ న్యూస్.**

డయాలసిస్ వ్యాధితో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన పరమేష్ కు దాతల సహకారంతో ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు చేయూత అందించి ఆపదలలో ఉన్న కుటుబానికి అండగా నిలిచారు. ఆదివారం పట్టణంలోని పరమేశ్ ఇంటికి వెళ్లి ఆయన కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం, యాభై కిలోల బియ్యం, నిత్యవసర సరకులను సొసైటీ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు అజీమోద్దీన్ మాట్లాడుతూ నిస్సహాయ నిరుపేద కుటుంబాలు ఎలాంటి ఆపదలో ఉన్న వారికి అండగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఎల్లప్పుడూ ఉండి, వారికి చేతనైన సహాయ సహకారాలు సొసైటీ అందజేస్తుందని సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ తెలిపారు. పాఠశాలలు ప్రారంభం అయ్యాక పరమేష్ పిల్లలకు బ్యాగులు, పాఠ్యపుస్తకాలను సొసైటీ తరపున అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని సహకరించిన టిఎంటి మేనేజర్ రాధ, రవీందర్, అజయ్, సాయి, ఆనంద్, తదితర దాతలందరికీ పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పరమేష్ కుటుంబానికి ఇప్పుడు దాతల సహకారం ఎంతో అవసరమని, ఎవరైనా దాతలు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. అలాగే ఎవరైనా ఆపద ఉంటే, తమ సొసైటీని సంప్రదిస్తే, తోచిన విధంగా సహాయ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, కార్యదర్శి గాండ్ల సంజీవ్, పట్టణ అధ్యక్షుడు నదిపట రాజ్ కుమార్, సభ్యులు చరణ్, నాగరాజు, చింటూ, షారుక్, రాకేష్, రాజు, అజయ్, పృధ్వీ తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలను రైతులకు విక్రయిస్తే కేసు నమోదు చేస్తాం - ఎస్ఐ డి సునీల్

**ఇంద్రవెల్లి ,26మే,సూర్య మేజర్ న్యూస్ :**

ఫర్టిలైజర్ దుకాణా యజమానులు రైతులకు నకిలీ,కల్తీ విత్తనాలు విక్రయిస్తే దుకాణా అనుమతులను రద్దు చేస్తామని ఇంద్రవెల్లి ఎస్సై సునీల్ హెచ్చరించారు.ఆదివారం మండలంలోని మూత్నూర్ గ్రామంలోని పలు ఫర్టిలైజర్ విత్తనాల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లో బిల్,బుక్ లను ,స్టాక్ రిజిస్ట్రార్ లను క్షుణంగా పరిశీలించారు. ఫర్టిలైజర్ దుకాణా యజమానులను పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కొన్ని గ్రామాల్లో అక్కడక్కడ కొంత మంది రైతులు ఏజెంట్లుగా ఏర్పడి లూజు విత్తనాలను అమ్ముతూ రైతులను మోసం చేస్తున్నట్లు తెలిసిందన్నారు.అనుమతులు లేకుండా ఎవరైనా లూజు విత్తనాలు విక్రయిస్తే వారి పైన కఠినమైన చర్యలు తీసుకొని పీడీ యాక్టు నమోదు చేస్తామని తెలిపారు.



# ఆత్మీయ సమ్మేళనం

## - (1998-99)సరస్వతి శిశుమందిర్ పదవతరగతి

### (సిల్వర్ జూబిలీ వేడుక )

**నిర్మల్ ,మే 26, సూర్య మేజర్ న్యూస్**

సిల్వర్ జూబిలీ అంటేనే అబ్బా 25 సంవత్సరాలా అని ఆశర్యాన్ని కలిగిస్తుంది కానీ ఈ రోజు నిర్మల్‌లోని దివ్య గార్డెన్లో జరిగిన ఈ సందడి చూసాక అందరూ ముక్కున వేలేసుకునేలా అల్లరిచేసి ఆశ్చర్యచకితులను చేసారు. శిశు మందిరాలు అంటేనే క్రమశిక్షణకు పెట్టింది పేరు అందులో అప్పటి బాగులవాడ శిశుమందిర్ పేరు చాలా పేరెన్నికగన్న బ్రాంచి ఇందులో చదివి పదవతరగతి పూర్తిచేసుకుని పై చదువులకై







వివిధ ప్రదేశాలకు వెళ్లి ఎక్కడెక్కడో పలు ఉద్యోగాల్లో వృత్తులలో స్థిరత్వాన్ని పొందిన విద్యార్థులు తిరిగి తమ పాఠశాల పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఆనాటి గురువులను గౌరవించి తిరిగి వారి ఆశీస్సులతో మున్ముందు విజయాలకు బాట వేసుకుంటూ తిరిగిరాని రోజులను జ్ఞప్తి చేసుకుంటూ విడవలేక విడిచి వెళుతున్న స్నేహితులకు వీడ్కోలు పలుకుతూ వెళ్లిరా నేస్తమా అంటూ ఈ రోజు అనుభవించిన అనుభూతి ఆనందం మదిలోనే తీపి గురుతులుగా నింపుకొని వీడ్కోలు చెప్పుకున్నారు.సిల్వర్ జూబ్లీ పండగ చూసిన వారందరికీ ఆనందమే కాకుండా ఆశ్చర్యాన్ని కలిగించేలా పదికాలాల పాటు గుర్తుండేలా ఒక సుస్థిర స్థానాన్ని నిలుపుకున్నారు.

# శాంతి సామరస్యంగా మెలుగుదాం

## - సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్

**జైనూర్ మే 26 సూర్య మేజర్ న్యూస్**

నార్నూర్ మండల కేంద్రంలోని వివిధ వర్గాల మధ్య ఎలాంటి తగాదాలు లేకుండా అందరం శాంతి సామరస్యంగా మెలుగుదామని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ సూచించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ వర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధులతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకూ కూడా కొన్ని అనుకోని సంఘటనలు తప్ప అవాంఛిత సంఘటనలు నార్నూర్ మండలంలో జరగలేదని అన్నారు. ఇకపై కూడా అన్ని మతాలూ, కులాలు, వర్గ విభేదాలకు తావు లేకుండా అందరం కలిసి మెలిసి అభివృద్ధి కి కృషి చేస్తామని తెలిపారు. డీఎస్పీ నాగేందర్ మాట్లాడుతూ కుల మత ఘర్షణలతో మనిషి మనిషికీ మధ్య దూరం పెరుగుతుందని అన్నారు. యువకులు తమ ఆవేశాలను అదుపులో ఉంచుకొని భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు. సమావేశంలో నార్నూర్ సిఐ రహీం బాషా, ఎస్ఐ మహేష్ మరియు వివిధ వర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఆటో యునియన్ సభ్యులు,యువకులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.



# కొమరం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఆత్రం సుగుణక్క



**ఆసిఫాబాద్ ప్రతినిది 26 మే సూర్య మేజర్ న్యూస్**

నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా పోరాటం చేసిన గొప్ప యోధుడు కొమరం భీమ్ అని ఆదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తాటిపల్లి గ్రామంలో ఆదివారం



కొమరం భీమ్ విగ్రహాన్ని సుగుణక్క భుజంగరావు దంపతులు ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ.. అడవిని జీవనోపాధిగా చేసుకొన్న కొమరం భీమ్ నిజాంలను ఎదురించాడని తెలిపారు. నిజాం సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలతో పోరాటం చేశాడని,పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా ఉద్యమించాడని.. జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందాడని కొనియాడారు. కొమరం భీమ్ ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక అని తెలిపారు.ఆదివాసీల క్షేమం కోసం చివరి వరకు పోరాడిని గొప్ప యోధుడని ప్రశంసించారు.ఆయన ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఆదివాసి గిరిజనులకు రాబోవు రోజుల్లో పోడు భూములకు పట్టాలు ఇస్తామని తెలిపారు. అంతకుముందు గ్రామానికి వచ్చిన సుగుణక్కకు ఆదివాసి సాంప్రదాయం ప్రకారం చిన్నారులు ముత్యాలు చేస్తూ స్వాగతించారు.ఈ కార్యక్రమంలో కుమురం భీమ్ మనుమడు సోనేరావు,ఆదివాసి సీనియర్ నాయకులు కుమురం మాంతయ్య, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సిడాం గణపతి , గ్రామ పెద్దలు సోయం మనోహర్, గావుడే పురుషోత్తం, సోయం సంతోష్, సీనియర్ నాయకులు బోర్కుటే విట్టల్, ఉప సర్పంచ్ బండు, ఎంపీటీసీ సుమన్ బాయి తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా,సికిల్ సెల్,సికిల్ తాల్ పిల్లలకు వైద్య శిబిరం

**మంచిర్యాల టౌన్, మే26, సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రం లోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో వైద్యం పొందుతున్న తలసేమియా,సికిల్ సెల్.సికిల్ తాల్ పిల్లలకు జూన్ 19 ప్రపంచ సికిల్ సెల్ దినం ను పురస్కరించుకొని జూన్ 16వ తేదీన ఆదివారం హిమటాలజిస్ట్ వైద్యుడు డాక్టర్ రంజిత్ కుమార్ సి.ఎస్ సిటిజన్స్ హాస్పిటల్, హైదరాబాద్ వారి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తునమని,ఈ వైద్య శిబిరాన్ని తలసేమియా, సికిల్ సెల్, సికిల్ తాల్ వ్యాధిగ్రస్తులు వినియోగించుకోవాలని,మే 30 తేది లోపు బ్లడ్ బ్యాంకులో సెల్ 7036222259,సమయం 3 నుంచి 5 వరకు చరవాణి ద్వారా పేర్లను నమోదు చేసుకోగలరని ఇన్చార్జ్ తలసేమియా సికిల్ సెల్ ట్రాన్స్లేషన్ సెంటర్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్ కోరారు.

## కన్నుల పండుగగా

# బీరప్ప కామరాతి ల కళ్యాణం



**మంచిర్యాల టౌన్, మే 26, సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా సీతారాంపల్లి గ్రామంలోని గొల్లవాడలో గల బీరప్ప ఆలయంలో కుల గురువు భీరయ్య, కామరాతి ల కళ్యాణాన్ని ఆదివారం గొల్ల,కురుమ కులస్తులు,వారి కులాచారం ప్రకారం భీర్న పూజారులు అత్యంత భక్తిశ్రద్ధలతో,కన్నుల పండుగగా నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామునే దాదాపు 110 కి పైగా లగ్నం బోనాలను గొల్ల, కురుమ మహిళలందరూ ఒకే రంగు గల చీరలను ధరించి, బోనాలో బయలుదేరగా, ఒళ్లంతా పసుపు, గంధం పూసుకుని గజ్జలు కట్టుకున్న బీర్న కళాకారులు డోలు, తాళం కొట్టుకుంటూ, శివసత్తుల పునకాల నడుమ బోనాలను గుడి వద్దకు భారీ ర్యాలీగా తీసుకువచ్చి,గుడిలో బోనాలను ప్రతిష్టించారు.అనంతరం బీరన్న పూజారులు పసుపు,కుంకుమ,పచ్చతో పెద్దగా పట్నం వేసి, గుడిలో గల లింగాలను పట్నంపై ప్రతిష్టించి, అనాదిగా వస్తున్న కులాచార సాంప్రదాయం ప్రకారం కుల గురువు అయ్యల భీరయ్య కామరాతి ల కళ్యాణాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.కుల పెద్దమనిషి,కమిటీ సభ్యులు వేసిన చలవ పందిరిలో కింద భక్తులందరూ,కూర్చుని కన్నుల పండుగగా కళ్యాణాన్ని వీక్షించారు.దాదాపు ఐదేళ్లకు ఒకసారి నిర్వహించే ఈ కళ్యాణాన్ని చూడడానికి గొల్ల,కురుమ కుటుంబాలకు వచ్చిన బంధువులే కాకుండా గ్రామంలోని ప్రజలు,చుట్టుపక్కల గ్రామాల ప్రజల సైతం ఎంతో ఆసక్తితో తరలి వచ్చి,కళ్యాణ వేడుకలను తిలకించారు. బీరన్న కళాకారులు భీరన్న ఒగ్గు కథ చెబుతూ వచ్చిన భక్తులను ఆకట్టుకున్నారు.కళ్యాణానికి వచ్చిన భక్తులందరికీ దాతలు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.కుల పెద్ద,కమిటీ సభ్యులు, కార్యక్రమం నిర్వహించడానికి వచ్చిన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా శిర్షా గ్రామం నుండి వచ్చిన బీరన్న పూజారులు అందరూ కలిసి కులాచారం ప్రకారం జరగవలసిన తంతులన్నింటిని నిర్వహించి, కులస్తులతో పాటు భక్తుల మెప్పు పొందారు.

# హెచ్ ఆర్ సి ఐ సౌత్ ఇండియా అదనపు కార్యదర్శిగా ఎంపికైన బీర్కూరి రఘుపతిరావుకు సన్మానం

**శ్రీరాంపూర్, మే 26, సూర్య మేజర్ న్యూస్:**

హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా( హెచ్ ఆర్ సి ఐ) సౌత్ ఇండియా ప్రధాన కార్యదర్శిగా మంచిర్యాల నస్పూర్‌కు చెందిన బీర్కూరి రఘుపతిరావు ఎన్నిక అయినందున శనివారం విశాఖపట్నంలో జరిగిన హెచ్ఆర్సీఐ 2 వ ద్వితీయ మహాసభలో రఘుపతిరావు ను శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా బీర్కూరి రఘుపతిరావు మాట్లాడుతూ తనపై విశ్వాసంతో సౌత్ ఇండియా అదనపు ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నిక పట్ల జిల్లా అధికార ప్రతినిధి భాస్కర్ రాజేశం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల్ రావు, ప్రధాన కార్యదర్శి పుల్లంరాజు, జిల్లా ఉపాధ్యక్షులు అరవరాజు, శ్రీనివాసరాజు, కండె ఓం నమశ్శివాయ, కార్యదర్శి రంగు శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com



# కుబీర్ మండలంలో మొట్ట మొదటిసారిగా సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్న సాప పండరి

**కుబీర్,మే 26,సూర్య మేజర్ న్యూస్**

యూనిట్ ఆఫ్ యుజిఎఫ్టి గుర్తింపు పొందిన అండర్ అయోగ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు, విజయన్ అకాడమీ ఫౌండర్ %ూా ×జూా% అడ్వైజరీ బోర్డు మెంబర్ మాస్టర్ బాబు విజయాన్, ఇండియా, ఆఫ్రికా ట్రేడ్ కౌన్సిల్ కమిషనర్ డాక్టర్ పి రాధాకృష్ణన్, సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయకుమార్, డాక్టర్ ఎస్ రవిచంద్రన్ చేతుల మీదుగా కుబీర్ మండల సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ సాప పండరి గౌరవ డాక్టరేట్ పట్టా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కుబేర్ మండల చైర్మన్ సాప పండరి సంతోషిస్తూ ఎంపిక చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలియజేసుకున్నారు.



## సాప పండరి చేసిన సామాజిక,సేవా కార్యక్రమాలు

కుబీర్ గ్రామంలో వేసినటువంటి సిమెంట్ రోడ్లు కేవలం రెండు నెలలకే పాడైపోవడంతో అది చూసిన సాప పండరి అనే గ్రామస్తుడు ఈ విషయంపై జిల్లా స్థాయి ఇంజనీయర్లను కలిసి వేసిన రోడ్లు నాసిరకమైనవని, నాణ్యత లేనివని విన్నవించడం జరిగింది. అంతేకాక డిఆర్డిఏ,జిల్లా కలెక్టర్ వరకు పలుమార్లు వెళ్లి వినతి పత్రములు అందించడం జరిగింది. క్వాలిటీ కంట్రోల్ మిషన్ తో గ్రామంలోని రోడ్లను పరిశీలించాలని, ఆ పిమ్మటే రోడ్లకు నిధులు మంజూరు చేయాలని, అప్పటివరకు చేయకూడదని విన్నవించుకొన్నారు. ఇది గమనించిన జిల్లా స్థాయి ఇంజనీర్లు క్వాలిటీ కంట్రోల్ మిషన్ ను కుబీర్ గ్రామానికి పరిశీలించడానికి తీసుకురావడం జరిగింది. అప్పటికే సాప పండరి తల్లి సెప్టెంబర్ 23-2023 న మరణించింది. ఒక పక్కన కన్నతల్లి చనిపోయినటువంటి దుఃఖంతో ఉండగా,తల్లి చనిపోయిన మూడు రోజులకే క్వాలిటీ కంట్రోల్ మిషన్ కుబీర్ రావడంతో ఆరోజు తల్లి యొక్క దినకర్మ ఇంట్లో ఉంచుకొని తాను చేసిన శ్రమ ఎక్కడ వృధా అవుతుందో అనుకుని 105 డిగ్రీల జ్వరంతో క్వాలిటీ కంట్రోల్ మిషన్ మరియు అధికారులతో పట్టు పట్టి నాసిరకమైనటువంటి రోడ్లను అధికారులు గుర్తించేటట్టు చేయడం జరిగింది. అధికారులు నాసిరకమైన రోడ్లను గుర్తించి నిధులు మంజూరు కాకుండ నిలిపివేయడమైనది. నాసిరకమైన రోడ్లను గుర్తించి వేసిన నాలుగు నెలలకే రెండవ సారి రోడ్లు వేయడం జరిగింది. కుబీర్ గ్రామంలో తన తల్లి చనిపోయినప్పుడు చూసిన స్మశాన వాటిక పరిస్థితి ముళ్ళ పొదలతో,రాళ్ళతో నడవడానికి, కూర్చోవడానికి వీలులేని స్మశాన వాటికకు గమనించి ఏదో ఒకటి చేయాలని నిర్ణయించుకొని జిల్లా స్థాయి అధికారులతో మాట్లాడి స్మశాన వాటికలో సిమెంట్ ఫ్లోరింగ్ పనులు చేయించడం జరిగింది. ఈ సిమెంట్ ఫ్లోరింగ్ పై వికలాంగులు, వృద్ధులు, మరణించిన వారి కుటుంబ సభ్యులు కూర్చోవడానికి వీలుగా ఆర్యవైశ్య కులానికి చెందిన వారితో మాట్లాడి సిమెంట్ కుర్చీలు వేయించడం జరిగింది. అదేవిధంగా కాళ్లు కడుక్కోవడానికి గాని,కాళు ళ్ళ తుడుచుకోవడానికి కానీ, నోట్లో నీళ్లు పోసుకోవడానికి కానీ నీటి సౌకర్యం లేదు. వెంటనే అధికారులతో మాట్లాడి బోరు మరమ్మత్తు చేయించడం జరిగింది. బ్యాంకులలో ఇన్సూరెన్స్ ల పైన రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ యొక్క ఆవశ్యకతను తెలియజేయడం జరిగింది. తహసిల్దార్ ఆఫీసులో చేతివాటం జరిగితేనే పనులు ముందుకు సాగుతున్నాయి అనే విషయం తెలుసుకొని తహసిల్దార్ కు కలిసి మరోసారి ఇటువంటివి జరగకుండా చూడాలని కోరడం జరిగింది. మండలంలోని పలు పంచాయతీలను ఎటువంటి ఖర్చులు లేకుండా ఇరు వర్గాల వారికి న్యాయం జరిగేటట్టు చూస్తున్నారు. కుబీర్ బస్టాండ్ ప్రయాణ ప్రాంగణం నందు మలమూత్ర విసర్జనకు సంబంధించి కట్టినవి ఉన్నప్పటికీ వాటికి తాళాలు వేసి ఉన్నాయని, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భైంసా డిపో మేనేజర్ గారికి పలుమార్లు వినతిపత్రం అందించడం ఎలాగైనా కుబీర్ గ్రామంలోని మరుగుదొడ్లను,మూత్రశాలలను వాడుకలోకి తీసుకురావాలని కోరడం జరిగింది. ఎన్నికలలో ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కును వినియోగించుకోవాలనీ, ఓటు అనేది ఒక వజ్రాయుధమని, కళాశాల విద్యార్థులలో గ్రామంలోని పలు వీధులలో ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం అదేవిధంగా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు సరైన సమయానికి అందివ్వకపోవడంతో వారికి మద్దతుగా నిలబడడం జరిగింది. ప్రభుత్వ పాఠశాల వసతి గృహాల విద్యార్థుల సంఖ్య, విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడం,మెనూ ప్రకారం భోజనము పెడుతున్నారా లేదా అనేటటువంటి విషయంపై పాఠశాలలకు వెళ్లి ప్రధానోపాధ్యాయులకు కలిసి వివరాలు సేకరించి, ప్రభుత్వ సూచనల మేరకు విద్యార్థులకు పోషక పదార్థాలను అందించాలని వారికి కోరడం విద్యార్థుల సంఖ్య తక్కువ ఉన్నచోట అలా తక్కువ ఉండడానికి గల కారణం తెలుసుకొని విద్యార్థుల ఉపస్థితి శాతాన్ని పెంచాలని ఉపాధ్యాయులకు తెలియజేయడం జరిగింది. ఈ విధంగా ప్రజా సమస్యలపై అనునిత్యం,ప్రతి క్షణం పట్టు వదలని విక్రమార్కుడిలా గ్రామ అభివృద్ధి కోసం పోరాటం చేస్తున్న సాపపండరికి గౌరవ డాక్టరేట్ పట్టాతో ఆసియా ఇంటర్నేషనల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు హుజూర్ తమిళనాడు రాష్ట్రం నందు అధికారుల చేత అందించడం జరిగింది.

## శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం 18వ వార్షికోత్సవం

**రామకృష్ణాపూర్, మే 26, సూర్య మేజర్ న్యూస్.**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్



రామాలయం చౌరస్తా లోగల శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయం 18వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం నుండి సాయంత్రం వరకు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించుకున్నారు, యజ్ఞ నిర్వాహకులు దొబ్బేట కిరణ్ కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఉదయం 5:30 కు స్వామివారి పంచామృతాభిషేకం తో మొదలై అనంతరం స్వామివారికి చందన పూజ అర్చన మంగళహారతి నవగ్రహ లక్ష్మి గణపతి రుద్ర హోమం నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, సాయంత్రం శ్రీ రాగ మయూరి భజన మండలి రామకృష్ణాపూర్ బూర్ల పవన్ కుమార్ బృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సుదర్శన్ గౌడ్, మహాకాళి శ్రీనివాస్, పువ్వుల మల్లయ్య, పూల శ్రీనివాస్, రాస సంపత్, ముక్తి శ్రీనివాస్, దరిశెట్టి సతీష్, గాజుల శంకర్ ఆశనవాది సత్యనారాయణ, డబ్బేటి రమేష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి మృతి

**లక్షెట్టిపేట,25మే,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని చందారం గ్రామానికి చెందిన రాథోడ్ రాజేందర్ ( 31) వ్యక్తి పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకోని మృతి చెందాడని రెండో ఎస్సై రామయ్య ఆదివారం తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం.. మృతునికి మొర్రిగూడా గ్రామానికి చెందిన సుజీతతో వివాహం కాగా ఇద్దరు పిల్లల సంతానం ఉన్నారన్నారు. ఈనెల 21న తన భార్య తల్లిగారు ఊరైన మొర్రిగూడలో అమ్మవారి పూజ ఉంటే మృతుడు వెళ్లగా అక్కడ డీజే పాటలకు డాన్స్ చేసే సమయంలో బావమరిది భార్య రజిత, ఆమె భర్త దేవేందర్ మృతునితో గొడవపడి బూతులు తిట్టి కొట్టడంతో మనస్తాపం చెంది ఈనెల 25న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్పించగా చికిత్సపొందుతూ శనివారం రాత్రి చనిపోయాడన్నారు. మృతుని తండ్రి రాథోడ్ నాందేవ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పెంచిన వేతనాలు త్వరగా అమల్లోకి తీసుకురావాలి

**నిర్మల్ ,మే 26, సూర్య మేజర్ న్యూస్**

బీడీ కార్మికులకు వేతనం పెంచడం పట్ల తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ నిర్మల్ జిల్లా సహాయ కార్యదర్శి గంగన్న ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్లో జరిగిన సమావేశంలో బీడీ కార్మికులకు, ప్యాకర్స్, నెలసరి ఉద్యోగులకు పెంచిన వేతనాన్ని త్వరలోనే అమల్లోకి తీసుకురావాలని కోరారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్‌ను సన్మానించిన కుమ్మరి సంఘం

**మందమర్రి టౌన్, మే 26, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గాండ్ల సంజీవ్ ను కుమ్మరి సంఘం రాజకీయ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సంజీవ్ సారథ్యంలో ప్రెస్ క్లబ్ మరింత అభివృద్ధి చెందాలని, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు సారం శంకరయ్య, శ్రీనివాస్, సది, తదితరులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్ల పార్కింగ్ స్థలాలను కబ్జా నుండి కాపాడండి

**బెల్లంపల్లి టౌన్ మే 26 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి పట్టణంలో ఆటో స్టాండ్ కబ్జాను డ్రైవర్ల ఖండిస్తూ బెల్లంపల్లి మున్సిపాల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేయడం జరిగిందని యూనియన్ లీడర్ కట్ట రామ్ కుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ, గతంలో నూతనంగా కూరగాయల మార్కెట్ ఏర్పాటు పనుల నిమిత్తం బెల్లంపల్లి టౌన్ నుండి విలేజ్ లకు వెళ్లే ఆటో స్టాండ్ లో తాత్కాలికంగా తీసేసి అక్కడ అక్కడ ఉన్న కూరగాయల వ్యాపారులకు ఆటో స్టాండ్ లపై. కూరగాయలు అమ్ముకోమని, అప్పుడు ఉన్న ప్రభుత్వ అధికారులు అన్నారని, కూరగాయల మార్కెట్ పూర్తయ్యాక కూడా వారు అందులో వెళ్లకుండా ఆటో స్థలాలను కబ్జా చేసి నూతన నిర్మాణాలు చేపడుతున్నారు, అని వాపోయారు. ఇప్పుడైనా ఈ ప్రభుత్వం మున్సిపల్ అధికారులు దీనిపై చర్య తీసుకుని ఆటో డ్రైవర్లకు న్యాయం జరిగేలా చూడాలని వారు అన్నారు. లేనియెడల మహాలక్ష్మి పథకం వల్ల నష్టపోయిన మేము ఎక్కడపడితే అక్కడ కాలి స్థలాలలో షాపులు నిర్మించుకొని ఆటో వృత్తిని విడిచిపెట్టి, కూరగాయలు అమ్ముకుంటామని వారు అన్నారు. ఇకనైనా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మా పరిస్థితిని అర్థం చేసుకొని న్యాయం చేయగలరని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ లీడర్ అట్ట రామకుమార్ ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు

**నిర్మల్ ,మే 26, సూర్య మేజర్ న్యూస్**

అగ్రకులాల పాలనతో అలసిపోయిన ప్రజలు బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యం కోసం ఎదురు చూస్తున్నారని ధర్మసమాజ్ పార్టీ ప్రచార కమిటీ సభ్యులు రామగిరి రవీందర్ అన్నారు. ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా.విశారదన్ మహారాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రచారం చేస్తున్న అంబేడ్కర్ భారత రాజ్యాంగ విలువలు చదువుకున్న బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు అర్థం చేసుకుంటున్నారని తెలిపారు. ప్రతి గ్రామంలో ధర్మ సమాజ్ పార్టీ, మేనిఫెస్టో, భారత రాజ్యాంగం ప్రచారం చేయడం బాధ్యతగా తీసుకొని ప్రజల వద్దకు వెళ్లాలని సూచించారు. పేదల జీవితాల్లో మార్పు రావాలంటే కేవలం ధర్మ సమాజ్ పార్టీతోనే సాధ్యమని, పార్టీ కార్యకర్తలను ప్రజల్లోకి వెళ్లేలా సన్నద్ధం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ సభ్యులు షేక్ జాఫర్ అహమద్, సొన్న భూమేష్,రాజు మహారాజ్, కత్తి శేఖర్, ధర్మ స్టూడెంట్ యూనియన్ నాయకులు అనిరుద్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.